శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని న్యూ పోర్టు సీఐ కింజరాపు ఎర్రంనాయుడు అన్నారు. శుక్రవారం గాజువాక నియోజక వర్గ సీపీఐ నేతలు న్యూ పోర్టు సీఐని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సీపీఐ నేతలు సీఐని ఘనంగా సత్కరించారు. న్యూ పోర్టు స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు, దొంగతనాలు విషయాలలో దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, పెదగంట్యాడ ఏరియా కార్యదర్శి యేల్లెటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు, అప్పారి విష్ణు, కె.రమేష్, కోళ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ముత్తంశెట్టి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, సహాయ కార్యనిర్వహణాధికారి సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు వెంకటరమణ పూలమాల ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఆయన తొలుత కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని, స్వామి వారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. ఈఓ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో నాలుగవ రోజు గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కేజీబీవీ, ఆశ్రమ బాలుర పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొన్నట్టు గ్రంథాలయ అధికారిణి సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె.సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎరుకల కాలనీలో అగ్నికి ఆహుతైన ఇల్లు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలంలో వేములవలస మహాత్మా గాంధీ డైలీ పూలు మార్కెట్ ప్రక్కనే లోడగలవానిపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న కోళ్ల ఫారం ఎరుకుల వారి కాలనీలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కాలనీలో ఒక ఇల్లు అగ్నికి పూర్తి ఆహుతైంది. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేశారు. అదృష్టవశాత్తు ప్రాణ నష్టం, ధన నష్టం జరగలేదు. అయితే ఈ అగ్ని ప్రమాదం, షార్ట్ సర్క్యూట్ లేక ఇంకేదైనా కారణమా ఎలా జరిగిందనేది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కళంజియ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - మల్కాపురం: ధాన్ ఫౌండేషన్, మల్కాపురం కళంజియ సమాఖ్య ఆధ్వర్యంలో కళంజియ ఉద్యమ దినోత్సవం సందర్భంగా శనివారం మల్కాపురం పరిధిలో గల వివిధ ప్రాంతాల్లో కళంజియ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కళంజియ పొదుపు సంఘాల సభ్యులు, నాయకులు దీపారాధన చేసి, తమ కన్న పేదవారికి బియ్యం, సరుకులు దానం చేయడం జరుగుతుందన్నారు.

19న సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురంలో స్థానిక ఎంపీపీ స్కూల్ ఆవరణలో 19వ తేదీ ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సాయిబాబా భజన మండలి సభ్యులు తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని అది మన బాధ్యత అని రక్తదానం చేసేవారు ముందుగా ఏఎల్ పురం, పాత కృష్ణా దేవి పేట, కొనసింగి, చోద్యం, లింగంపేట భజన మండలి సభ్యులకు తెలియపరచగలరని తెలిపారు.

19న కాపుల కార్తీక వన సమరాధన

విశాలాంధ్ర - గొలుగొండ: అనకాపల్లి జిల్లా పార్లమెంటు పరిధిలో 19వ తేదీ ఆదివారం నర్సీపట్నం నుండి కోటవురట్ల వెళ్లే రోడ్డులో మామిడి తోట దగ్గర కాపు సంక్షేమ శాఖ అధ్యక్షులు హరి రామ జోగయ్య ఆధ్వర్యంలో కాపుల వన సమరాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల కాపు సేన సభ్యులు గండిం దొరబాబు తెలిపారు. గోల్కొండ మండలంలో ఉన్న కాపు సభ్యులంతా ఈ నెల 19న ఆదివారం ప్రతి ఒక్కరు రావాలని కాపు సేన సభ్యులు గండెం దొరబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేగుబ్బల్ల శివ, వాసం వెంకటేష్, లంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం భవనానికి భూమి పూజ

విశాలాంధ్ర - అనంతగిరి: అనంతగిరి మండల కేంద్రంలో వైయస్సార్ క్రాంతి పదం నిధులతో రైతు ఉత్పత్తిదారుల సంఘం భవనానికి స్థానిక సర్పంచ్ రూతుతో కలిసి ఎంపీపీ శెట్టి నీలవేణి భూమి పూజ చేశారు. రైతు ఉత్పత్తిదారుల సంఘం లావాదేవీలు జరిపేందుకుగాను ఐటీడీఏ 15 లక్షల నిధులను కేటాయించడంతో ఆ భవన నిర్మాణానికి అనంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పదం (వెలుగు) సీసీలు త్రినాథ్, అప్పలరాజు, ఆనంద్ అకౌంటెంట్ ప్రీతి, స్థానిక నాయకులు సొమెల నాగులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నాగులచవితి

విశాలాంధ్ర - నక్కపల్లి: నాగులచవితి సందర్భంగా శుక్రవారం మండలంలో అన్ని గ్రామాల్లో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రైతులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులతో సమీపంలో ఉన్న పొలాల్లో పుట్టల వద్ద వెళ్లి నాగేంద్ర స్వామికి పాలు పోసి పూజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

యస్.రాయవరం: మండలంలో యస్.రాయవరం, ధర్మవరం, పెనుగొల్లు, వెంకటాపురం తదితర గ్రామాల్లో భక్తులు తమ పొలాలకు వెళి పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. పండగ సందర్భంగా పొలాల్లో భక్తులు భోజనాలు చేశారు.

అచ్యుతాపురం: మండలంలో శుక్రవారం నాగులచవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పుట్ట వద్దకు వెళ్లి పుట్టలో పాలు, గుడ్లు వేసి పూజలు నిర్వహించారు. మత్స్యకార గ్రామాలలో మహిళలు నాగులచవితికి వారం రోజుల ముందు బుట్టలలో విత్తనాలు వేసి ఉదయం, సాయంత్రం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పుట్ట వద్దకు తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ మేనేజర్ కూండ్రపు శేషు తన కుటుంబ సభ్యులతో కలిసి పుట్ట వద్దకు వెళ్లి పుట్టలో పాలు, గుడ్లు వేసి పూజలు నిర్వహించారు.

భూ దందాలపై విచారణ జరపాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు

విశాలాంధ్ర - మధురవాడ: విశాఖ రూరల్ మండలం మధురవాడ సర్వే నెం 191లో వైసీపీ నాయకులు చేస్తున్న భూ దందాలపై విచారణ జరిపి ఆ భూమిని కాపాడి, ప్రజల అవసరాల కోసం వినియోగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఈమెయిల్ పంపినట్లు శుక్రవారం సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ళ పైడిరాజు ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖ రూరల్ మండలం మధురవాడ సర్వే నెం 191లో 2.18 ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపీకి చెందిన రాష్ట్ర స్థాయిలో ఒక సంస్థ మాజీ చైర్మన్, మాజీ సింహాచలం దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, వైసీపీ సంస్కృతిక మండలికి నాయకత్వం వహిస్తున్న నాయకుడు వీరు ముగ్గురు దొంగ పట్టాలు సృష్టించి అమ్మకాలు చేస్తున్నట్లు వెలుగు లోకి వచ్చిన అంశంపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మధురవాడలో ఈ భూమి బహిరంగ ధర రూ.20 కోట్లు వుంటుందని అన్నారు. విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని అన్నారు.

స్పందన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: జగనన్నకు చెబుదాం స్పందనలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటీడీఏ పీఓ వి.అభిషేక్‌తో కలిసి శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి 71 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ సర్వే, ఇంజనీరింగ్ విభాగాలు, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగాల్లో ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ వి.వి.ఎస్.శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, పంచాయతీ రాజ్ ఈఈ టి.కొండయ్య పడాల్, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, సి.పి.ఓ. ఎస్ఎస్ఆర్కె.పట్నాయక్, ఐటీడీఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ లూక్స్ ఆధ్వర్యంలో నాక్ విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఏయూలోని ఏయూ సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ - మ్యూజిక్ ప్రొడక్షన్ విభాగంలో నాక్ విజయోత్సవ వేడుకలు, సెయింట్ లూక్స్ స్టూడియో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకల్లో ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతనంగా అభివృద్ధి చేసిన కంప్యూటర్ ల్యాబ్, ఆడియో లాబ్, వీడియో ఎడిటింగ్ ల్యాబ్‌లను పరిశీలించారు. ఏడాది కాలంలో తొలి రెండు దశల్లో చేసిన అభివృద్ధిని ప్రత్యక్షంగా వీక్షించి అభినందించారు. యువతలో సంగీతం పట్ల అభిరుచి, ఆసక్తి పెరుగుతోందని వీరికి నూతన అవకాశాలను చూపే విధంగా ఈ కోర్సును నిలుస్తున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమ శిక్షణ అందించడం ఎంతో గర్వకారణ మన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అఖిల భారత స్థాయిలో ఏయూ నాక్ ఏ ప్లస్ ప్లస్, 3.74 ఏ సాధించడం పట్ల సెయింట్ లూక్స్ సంస్థల నిర్వాహకులు ఆశీర్వాద్ లూక్, ప్రీతం లూక్‌లు సంతోషం వ్యక్తం చేస్తూ వీసీ ప్రసాద రెడ్డిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: పరిశ్రమల ఏర్పాటుకు, నిర్వహణకు ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లి ఖార్జున పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన డి.ఐ.ఈ.పి.సి. (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్టు ప్రమోషన్ కమిటీ) సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో పాటు పాల్గొన్న కలెక్టర్ పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి అజెండా అంశాలను వివరించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల గురించి తెలిపారు. సింగిల్ విండో విధానంలో పీఎంఈజీపీ కింద 130 దరఖాస్తులు అందాయని, వాటిలో 84 దరఖాస్తులకు అన్ని రకాల అర్హతలూ ఉన్నాయని చెప్పారు. మరో 38 పరిశీలన దశలో ఉన్నాయని స్పష్టం చేశారు. పీఎంఈజీపీలో భాగంగా ఎం.ఎస్.ఎం.ఈ. పథకం కింద 111 దరఖాస్తులకు ఆమోదం తెలపాల్సి ఉందన్నారు. తుంగ్లాం వద్ద ఏపీఐఐసీకి చెందిన భూమి నిరుపయోగంగా ఉందని తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎస్.త్రినాథ్, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి, ఏడీ రమామణి, పలువురు ఔత్సాహికులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు గురైన వృద్ధురాలు

విశాలాంధ్ర - చింతపల్లి: పాము కాటుకు గురై వృద్ధురాలు ఆసుపత్రి పాలైంది. వివరాల్లోకి వెళ్తే జీకే వీధి మండలం కే.కోడిసింగి గ్రామానికి చెందిన బోనంగి బాలమ్మ వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకి నడుచు కుంటూ వెళుతుండగా మార్గ మధ్యలో పాము కాటుకు గురైంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానిక వైద్యురాలు ఇందిర ప్రియాంక బాధితురాలు అమ్మకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఎప్పటికప్పుడు ఆమె ఆరోగ్య పరిస్థితిని పరీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విష సర్పాలతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కనుక వంట పొలాలలో సంచారం అధికంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని నర్సీపట్నం డి.ఎల్.పి.ఓ. ఎస్ఎస్ఎస్ఎన్ మూర్తి ఆదేశించారు. మండలంలోని నామవరం గ్రామ సచివాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న సర్వే పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు జె.నరేష్, శ్రీధర్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

విశాలాంధ్ర - కె.కోటపాడు: మండల కేంద్రమైన కె.కోటపాడులో శుక్రవారం నాగుల చవితి రోజున గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాగుల చవితికి నాలుగు రోజులు ముందుగా గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు జరిపారు. ప్రతి సంవత్సరం లాగే కులానికి ఒక స్టేజి చొప్పున సుమారు 8 స్టేజీ వేషాలను ఏర్పాటు చేశారు. ప్రతి స్టేజీపై డాన్స్ బేబీ డాన్స్ ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ప్రతి స్టేజికి బహుమతులను అందజేశారు. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలను తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చారు. స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుస్తీ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థిని

విశాలాంధ్ర - అరకు లోయ: స్థానిక మహిళ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని పాంగి నిర్మల ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన జాతీయ స్థాయి మహిళ కుస్తీ పోటీలలో సత్తా చాటిందని, డిసెంబర్ 9న జరగబోయే జాతీయ స్థాయి మహిళ కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ నాయక్ శుక్రవారం తెలిపారు. అనంతరం విద్యార్థినికి ప్రిన్సిపాల్స్‌తో పాటు ఫిజికల్ డైరెక్టర్ అప్పారావు, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆ డిగ్రీ కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపాలెంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర - పరవాడ: జీఎంసీ 85 వార్డు మంత్రిపాలెం బూత్ నెంబర్ 213 పరిధిలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. టీడీపీతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ పథకాలను బాండు రూపంలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి జెర్రిపోతుల అప్పారావు, బూత్ ఇంచార్జ్ కరణం గణేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు సుభిక్ష



విశాలాంధ్ర - డుంబ్రిగూడ: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు సుభిక్షమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. మండలంలోని కితలాంగి పంచాయతీలోని జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల వద్దే మెరుగైన వైద్య చికిత్సలు అందాలన్న దృఢ సంకల్పంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే పాల్గుణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, నేతలు ఆనందరావు, అల్లూరి జిల్లా వైఎస్సార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లీలారాణి, సోషల్ మీడియా కన్వీనర్ నరసింహారావు, ఆ పంచాయతీ సర్పంచ్ సుబ్బారావు, ఎంపీటీసీ దేవి, మండల సీనియర్ నాయకులు శ్రీరాములు, కృష్ణారావు, సింహాచలం, ఎంపీహెచ్ఓ సారీ పరశురాం, రఘు, మోహన్, సాంబ, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి బీజేపీ కన్వీనరుగా గొర్లె రామునాయుడు

విశాలాంధ్ర - పెందుర్తి: భారతీయ జనతా పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా గొర్లె రామునాయుడును ఆ పార్టీ అధిష్టానం మరోసారి నియమించడంతో ఆయన అభిమానులు, బిజెపి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామునాయుడు మీడియాతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, ఉపాధ్యక్షులు పివీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు దొరపరెడ్డి వరమేశ్వరరావులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే తనకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తున్న మండల పార్టీ అధ్యక్షులకు కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. శక్తి వంచన లేకుండా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రామునాయుడు పేర్కొన్నారు. నా మీద నమ్మకంతో రెండవసారి పెందుర్తి నియోజకవర్గం బాధ్యతలు కన్వీనర్‌గా నాకు పెందుర్తి నియోజకవర్గం భాజపా నాయకులు, కార్యకర్తలు వివిధ క్షేత్రాలు కార్యకర్తలను, నాయకులను సమన్వయంతో కూడగట్టుకుని రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపు దిశగా ప్రయత్నం చేస్తానని ఆయన స్పష్టం చేసారు.

తుని వలస పంచాయతీ కార్యదర్శికి మెమో

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.విజయకుమార్ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం తునివలస సచివాలయాన్ని సందర్శించడం జరిగింది. సచివాలయంలో అటెండెన్స్ రిజిస్టర్లు, లీవ్ రిజిస్టర్లు, తీర్మానం రిజిస్టర్లు, మూమెంట్ రిజిస్టర్లు, క్యాష్ బుక్కులు తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో పంచాయతీ కార్యదర్శి నిన్న, ఈరోజు సంతకాలు పెట్టకపోవడం, మూమెంట్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడం, ఈ సర్వీస్ అమౌంట్ సకాలంలో కట్టకపోవడం, ఈ సర్వీస్ అమౌంట్ క్యాష్ బుక్‌లో 31.05.2023 నుండి నేటి వరకు నమోదు చేయకపోవడం వల్ల తునివలస పంచాయతీ కార్యదర్శి బి.వి.రవికి మెమో జారీ చేయడం జరిగింది. ఇప్పటివరకు పద్మనాభం మండలంలో ఏ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూడా విజయ్ కుమార్‌ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, సచివాలయాలను ఆశ్మికంగా తనిఖీ చేయటం, ఉద్యోగుల పని తీరు పట్ల ఎప్పటికప్పుడు నివేదిక తీసుకోవడం వంటివి ఇంతకుముందు అధికారులు ఎవరూ చేయలేదని పలువురు అంటున్నారు.

వ్యాసరచన పోటీలో పాము హేమలతకు గోల్డ్ మెడల్

పాము హేమలత

విశాలాంధ్ర - వి.మాడుగుల: రాష్ట్ర శ్రీసత్య సాయి సేవా సంస్థల వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4వ వారంలో ఆచార్య దేవోభవ అనే శీర్షికపై రాష్ట్ర స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీలలో మాడుగుల మండలానికి సంబంధించి 8, 9, 10వ విద్యార్థులు 270 మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. వీరిలో మాడుగుల మండలం గాదిరాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పాము హేమలత అనే విద్యార్థిని ప్రథమ స్థానం సాధించింది. హేమలతకు ఈ నెల 21వ తేదీన పుట్టపర్తిలో ఉన్న శ్రీభగవాన్ సత్యసాయి వారి సన్నిధిలో అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందించనున్నారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి సాధించడంతో అవార్డుతో పాటుగోల్డ్ మెడల్ సాధించడంతో మాడుగుల మండల శ్రీ సత్యసాయి మండల ఇంచార్జ్ పుట్టా బలరాం, కన్వీనర్ కె.శ్రీనివాసరావు, సేవాదళ్ కోఆర్డినేటర్ కోడూరు రాజుకొండ, యువజన నాయకులు వి.శివరామకృష్ణ, సేవాదళ్ మహిళలు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. మాడుగుల మండలానికి మంచి పేరు సాధించిన విద్యార్థి పాము హేమలతకు మాడుగుల మండల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

మధురవాడలో స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదినోత్సవం

విశాలాంధ్ర - మధురవాడ: ధాత్రి ఫౌండేషన్ వారి ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో గల బాలబాలురకు దుప్పట్లు, అల్పాహారం వితరణ చేశారు. సింహా చలం ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు సువ్వాడ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగింది. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకుని సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు సువ్వాడ శ్రీదేవి ఆధ్వర్యంలో ధాత్రి ఫౌండేషన్ వారి ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో గల బాలబాలురకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సువ్వాడ శ్రీదేవి,మధురవాడ మాజీ సర్పంచ్ కుడితి రామారావు, వైసీపీ యువ నాయకులు జగ్గుపల్లి సాయికుమార్‌లతో కలిసి రగ్గుల పంపిణీ నిర్వహించారు.

ల్యాండ్ డాక్యుమెంట్ పోయినది

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం భరణికం పంచాయితీ పరిధి ఎస్‌టీబీఎల్ వైజయంతి గార్డెన్స్‌లో నివాసం ఉంటున్న దాట్ల పృథ్వీవర్మ (తండ్రి రామకృష్ణ రాజు)కు సంబంధించిన 6437/2022 నెంబరు గల హౌస్ ఫ్లాట్-203 యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ పేపర్లు పోయినవి. నవంబర్ 9వ తేదీన ఎస్‌టీబీఎల్ నుంచి రాజమండ్రి వెళ్తుండగా ఊటగెడ్డ సమీపంలో పడిపోయినవి. అది ఎక్కడా కనిపించలేదు. కావున పై డాక్యుమెంట్ పేపర్లు ఎవరికైనా కనిపించినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియపరచగలరు.

ఇట్లు
దాట్ల పృథ్వీవర్మ, తండ్రి రామకృష్ణరాజు,
ఫ్లాట్ నెంబర్. 203, ఎస్‌టీబీఎల్
వైజయంతి గార్డెన్స్, నియర్ ఊటగెడ్డ
జంక్షన్, పరవాడ మండలం.

Lost & Found

విశాఖ జిల్లా ఎండాడ గ్రామంకు చెందిన రుద్రరాజు వెంకట నరసింహ వర్మ S/O రామకృష్ణ రాజుకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెంబర్ 7630 /2015 పోయినది. ఈనెల 4వ తేదీన ఎండాడ నుంచి పీఎం పాలెంకు టు వీలర్ మీద వెళ్తుండగా దారి మధ్యలో పడిపోయింది. ఈ విలువైన డాక్యుమెంట్ దొరికిన వారు ఫోన్ నెంబర్ 99999975123కు ఫోన్ చేసి అందజేయవలసిందిగా కోరుతున్నాను.

అవంతిలో ముగిసిన మహిళా వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర - మాకవరపాలెం : స్థానిక అవంతి కళాశాలలో ఈ రెండు రోజుల నుండి నిర్వహించిన మహిళా వాలీబాల్ పోటీలు శుక్రవారం ముగిసాయి. ఈ మహిళా వాలీబాల్ టోర్నమెంట్లో మొదటి స్థానంలో విజ్ఞాన్ కళాశాల, దువ్వాడ ద్వితీయ స్థానంలో జె ఎన్ టీ యు విజయనగరం నిలిచాయి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి మోహన్ రావు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ తిరుపతిలో యూనివర్సిటీ సౌత్ జోన్ మహిళా వాలీబాల్ పోటీలలో జె ఎన్ టి యు విజయనగరం తరుపున పాల్గొనే జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టుకు అవంతి కళాశాల నర్సీపట్నం నుంచి వి సూర్య ఉమామహేశ్వరి విజ్ఞాన్ కళాశాల నుంచి చెరుకూరి రోహిత అలాగే ప్రత్యూష రొంగలి కాంద్రేగుల చరిష్మా లక్ష్మీ తులసి ఎడ్ల హేమాదేవికా బొట్టా మోహన్ లత

గాయత్రి జ్యోత్స్న మల్లిపూడి స్వర్ణిక సాయి సుచిత్ర హర్షిత ఝాన్సీ రాణి వజ్జి ధాత్రి అవంతి గరివిడి నుంచి కారు కీర్తి 12 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజు, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎం.ఎల్లారీశ్వరి, వి.జయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ వి.శివ పాల్గొన్నారు.

దళిత యువకునిపై కత్తితో దాడి

విశాలాంధ్ర - రావికమతం: దళిత యువకునుపై మరో సామాజిక వర్గానికి చెందిన నలుగురు వ్యక్తులు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన రావికమతం మండలం మర్రివలస గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఈ సంఘటనకు ప్రత్యక్ష సాక్షి యువకుని తల్లి వారా రమణమ్మ తెలిపిన తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. గ్రామానికి చెందిన దళిత యువకుడు వారా కన్నయ్య (నాయుడు) (25)తో ఇదే గ్రామానికి చెందిన తమిరెడ్డి వంశీ గత కొన్నాళ్ళు పాటు స్నేహంగా ఉండే వాళ్లు. ఇరువురు మధ్య కొన్నాళ్ళ కిందట స్వల్ప తగాదా చోటు చేసుకుంది. దీంతో కన్నయ్య కొంత కాలంగా బొడ్డేపల్లిలో కూలీ పనులకు వలస వెళ్ళాడు. నాగుల చవితి పండగ సందర్భంగా గురువారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో కన్నయ్య ఇంటికి వచ్చాడు. ఇది తెలుసుకున్న తమిరెడ్డి వంశీ కన్నయ్య ఇంటికి వెళ్ళాడు. భోజనం చేస్తూన్న కన్నయ్యను కులం పేరుతో దుషిస్తూ సమీప అంగన్వాడీ భవనం వద్దకు బలవంతంగా లాక్కొని వచ్చాడు. అప్పటికే సిద్ధంగా ఉన్న మరో ముగ్గురు వ్యక్తులు ఎలిశెట్టి వర హాలు బాబు, అమిరెడ్డి జగన్నాధం, ఏలిశెట్టి రాముడు తదితరులు కన్నయ్యపై దాడికి పూనుకున్నారు. కన్న య్యపై యువకుడు వంశీ విచక్షణా రహితంగా కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అడ్డుకో బోయిన తల్లి రమణమ్మ, సోదరుడు నాగేష్‌లను చేతులు వెనకకు కట్టి పట్టుకొని వారిని కూడా బెదిరించారు. తీవ్రంగా గాయ పడిన కన్నయ్యను స్థానిక ఆటో డ్రైవర్ సాయంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ కె జి హెచ్‌కు తరలించారు. బాధితుని సోదరుడు వారా నాగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తకోట ఎస్ఐ లక్ష్మణ రావు కేసు నమోదు చేసి అనకాపల్లి డీఎస్పీకి సమాచారం అందించారు.

జర్నలిస్ట్ మిత్రులకు ఆత్మీయ సన్మానం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: శ్రీ కళావేదిక అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నూనె రమేష్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టి లలిత సారధ్యంలో కె.వి.ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ జర్నలిస్టు డే సందర్భంగా శుక్రవారం మండల తహసీల్దార్ ఎన్.శ్రీధర్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జర్నలిస్ట్ మిత్రులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని ప్రాముఖ్యతను నలు దిశల చాటేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కళావేదిక సభ్యులు, ప్రముఖులు ముత్యాల రామారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకల సాయికృష్ణ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కూనవరం: రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. డా. రాయుడు శ్రీనివాస్, డా. దాసరి ఉమ మహేష్, డా ఎస్.సంపత్ కుమార్ పాల్గొని సుమారు 300 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో 65 మందికి కంటి పరీక్షలు చేసి 16 మందికి కళ్లజోళ్లు, అవసరం అయిన వారికి అందించారు. కార్యక్రమంలో గోపాలం శివన్నారాయణ, క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందేలపై దాడి ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం రేకపల్లి శివారు గ్రామ శివారులో జీడి తోటలో కోడిపందేలు జరుగుతున్నాయన్న విషయం ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం కేడిపేట ఎస్సై ఎం ఉపేంద్ర తన సిబ్బందితో దాడి చేసి ఇద్దరు వ్యక్తులను రెండు కోళ్లను 200 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. దీనిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సందర్భంగా తెలియజేశారు.

శ్రీగౌరీ పరమేశ్వరుల కొలువు ఏర్పాటు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల గవరవీధిలో శ్రీవైభోగ సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీవైభోగ

సీతారామస్వామి కమిటీ నిర్వహణలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో శ్రీగౌరీ పరమేశ్వరుల ఉత్సవం నిమిత్తం కొలువు శుక్రవారం ఏర్పాటు చేశారు. నెలరోజులపాటు శ్రీగౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ వచ్చి శ్రీగౌరీ పరమేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాలని కమిటీ వారు కోరారు.

రీడింగ్ పోటీలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మాడుగుల మండలం కేజె.పురం గ్రంథాలయంలో విద్యార్థులకు రీడింగ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి వి.శృతి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ రీడింగ్ పోటీలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరసనకు జనసైనికులు తరలి రావాలి

విశాలాంధ్ర-రాంబిల్లి: అచ్యుతాపురం నుండి అనకాపల్లి వెళ్లే రోడ్డు దుస్థితిపై శనివారం విస్తృత స్థాయిలో నిరసన తెలిపేందుకు జనసేన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అచ్యుతాపురం నుంచి చోడపల్లి గ్రామం వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లి నిరసన తెలియజేయుటకు మండలాల నుంచి మండలాధ్యక్షులు, జనసైనికులు, సమన్వయ కమిటీ మెంబర్లు ప్రతి ఒక్కరు తరలిరావాలని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ప్రైవేట్ స్కూళ్ల సమస్యలపై సజ్జలకు అప్సా వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్సా) నాయకులు వారి ప్రస్తుత ప్రధాన సమస్యలపై ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్సీ కల్పలత ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గత సం. పాఠశాల గుర్తింపు రెన్యువల్ 3సం.ల వరకే పొందిన పాఠశాలలకు ఇటీవల విడుదల చేసిన జి.ఓ.38 ప్రకారం 8సం. ల వరకు పొడిగిం చాలని, 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు తేదీ సమీపిస్తున్న దృష్ట్యా ఆఫ్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను ఆఫ్‌లైన్‌లోనే వెంటనే పరిష్కరించి గుర్తింపు పునరుద్ధరించాలని అన్నారు. వచ్చే విద్యా సం.కు గుర్తింపు రెన్యువల్ ప్రక్రియ ఆన్‌లైన్‌లో చేసుకొనుటలో తలెత్తే సమస్యల సత్వర పరిష్కారానికి ఒక టెక్నికల్ అసిస్టెంట్‌ను మా కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన్ని కలిసిన వారిలో సంఘ నాయకులు వి.సుందరరాం, చంద్రశేఖరరావు, జనార్దన్, సుబ్రమణ్యం రాజు, సింహాచలం, పాలవలస భాస్కర రావు, సుమారు 18 వివిధ జిల్లాల అధ్యక్షులతో పాటు మిగిలిన కమిటీ సభ్యులు ఉన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై పీహెచ్‌సీల వారీగా నివేదికలు

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని అన్ని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా రాకుండా ముందుగానే గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశ హాల్లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో విద్యా శాఖ అధికారులతో సికిల్ సెల్ ఎనీమియా నివారణ కొరకు ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఇప్పటివరకు ఎంతమందికి హెచ్‌బీ టెస్టులు నిర్వహించింది ఇంకా ఎంతమందికి టెస్టులు నిర్వహించవలసి

ఉన్నది పీహెచ్‌సీల వారిగా నివేదికలను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ఏడియం హెచ్ఓ జి. ప్రకాశం, ఏటిడబ్ల్యుఓ రామ తులసి, మండల విద్యాశాఖ అధికారి ఎంవివి సత్య నారాయణ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడవివరం శాఖా గ్రంథాలయంలో సాహిత్య సమావేశం

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ అడవివరం శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం సాహిత్య సమావేశం జరిగింది. ఈ కార్య క్రమంలో కవులు కోడుగంటి వెంకట నరసింహం, గుండాన జోగారావు, గన్నవరపు నరసింహ మూర్తి,కోరాడ నరసింహారావు, దామరాజు విశాలాక్షి, కె.వి.గౌరీపతి శాస్త్రి, ఆకుండి మంగాదేవి, బి.చంద్రశేఖర్, భానుమూర్తి, సి.హెచ్ సూర్యనారాయణరాజు, మోదు రాజేశ్వరరావులు పాల్గొన్నారు. తెలుగుభాషపై పట్టు నన్నయ్య ద్వారా వెలుగులోకి రాగా, జాన్ గూటెన్ బర్గ్ అచ్చుయంత్రంతో అభివృద్ధి చెంది గ్రంథాలయాల ద్వారా సాహిత్యం విస్తృతపరచబడిందన్నారు. గ్రంథాలయాధికారి ఎన్.వి నరసింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విచ్చేసిన కవులకు దుశ్శాలువతో సత్కరించి పుస్తక ప్రసాదం అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కె.రామ కృష్ణ టి.పి.కె.వర్మ, పాఠకులు హరీష్, మనూష, సతీష్, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అన్‌వెయిలింగ్ బాండ్స్ నవల ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కుటుంబ బంధాలు, వాటి వెనుక దాగివున్న అపోహలు, ఆత్మీయతతో కూడిన అంశాలను రచయిత డా. స్నేహ వసుంధర తన నవలలో గొప్పగా ఆవిష్కరించారని నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య బాల మోహన్ దాస్ అన్నారు. శుక్రవారం ఆంధ్ర విశ్వ విద్యాలయం హిందీభవన్ లో జరిగిన కార్యక్రమంలో రచయిత డా. స్నేహ వసుంధర రచించిన " అన్‌వెయిలింగ్ బాండ్స్" ఆంగ్ల నవలను ఆచార్య వి.బాలమోహన్ దాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవల ఆద్యంతం ఆసక్తిదాయకంగా వున్నదని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతీయ వాతావరణంతో కూడిన పాత్రలు, మరీ ముఖ్యంగా లంబసింగి వంటి ప్రాంతాల సౌందర్యాన్ని ఈ ఆంగ్ల నవలలో ప్రస్తావిస్తూ రచన చేయడం అభినందనీయమని అన్నారు. అధ్యక్షత వహించిన లోక్ నాయక్ ఫౌండేషన్ అధ్యక్షులు, పద్మభూషణ్

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ దంత వైద్య నిపుణురాలిగా, కుటుంబ బాధ్యతలతో చిన్న వయసులోనే డా. స్నేహ వసుంధర రచనా వ్యాసంగం చేయడం, అదీ అంతర్జాతీయ స్థాయి భాషా ప్రావిణ్యంతో కూడిన రచనలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో డా. స్నేహ వసుంధరను ఆచార్యులు బాల మోహన్‌దాస్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సత్కరించారు. కార్యక్రమంలో ఆచార్య నల్లా బాబయ్య, అధ్యాపకులు, సాహితీ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

చెరుకు రైతులకు తీపి కబురు

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలో సహకార రంగంలో నడుస్తున్న ది.చోడవరం కో ఆపరేటివ్ సుగర్స్ (గోవాడ)లో కార్మిక, కర్షకులను ఆర్థికంగా ఆదుకునేందుకు సి.ఎం. వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రూ. 12 కోట్ల 30 లక్షల రూపాయలను గ్రాంట్ రూపంలో విడుదల చేస్తూ జి.వో. జారీ చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శుక్రవారం మీడియాకు తెలిపారు. నాగుల చవితి సందర్భంగా గ్రాంట్ రూపంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు చెరుకు రైతులకు, ఉద్యోగులకు అందించడం జరుగుతుందన్నారు. 2022-23 క్రషింగ్ సీజన్లో గోవాడ సుగర్స్‌కు సరఫరా చేసిన చెరకు సభ్య రైతులకు చివర చెల్లింపులు క్రింద రూ.7 కోట్ల 11 లక్షలు, గేట్ ఏరియా పరిధిలో వారికి రవాణా ఛార్జీలకు రూ.2 కోట్ల 19 లక్షలు, మరియు 2022 - 2023 సీజన్ లో పనిచేసిన కార్మికుల వేతన బకాయిలు రూ. 3 కోట్లు, వెరసి మొత్తం రూ.12 కోట్ల 30



లక్షల రూపాయలు గ్రాంటు విడుదలకు సంబంధించి ప్రభుత్వ జీవో ఆర్టీ నెం.189/ తేదీ 16/11/2023 విడుదల అయినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా చోడవరం, మాడుగుల చెరకు రైతులు, కార్మికుల తరపున సి.ఎం.కు, ఉత్తరాంధ్ర సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డికి, రైతులు మరియు ఉద్యోగులు తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ జీవోకు విడుదలకు సహకరించిన జిల్లా మంత్రులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి అభినందనలు తెలిపారు.

20న ఉపరాష్ట్రపతి విశాఖ రాక

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు ఈనెల 20వ తేదీ ఉదయం విజయవాడ నుంచి విమానంలో బయలుదేరి 9.05 గంటలకు విశాఖపట్నం చేరుకోనున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని బస చేస్తారు. మరునాడు కూడా అక్కడే ఉంటారు. 22వ తేదీ ఉదయం 7.00 నుంచి 9.00 గంటల వరకు బీచ్‌లాన్, పార్క్, బీచ్‌రోడ్డులలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ మరుసటి రోజు కూడా గెస్ట్‌హౌస్‌లో ఉంటారు. 24వ తేదీ ఉదయం 11.00 గంటలకు డాక్టర్ వై.లక్ష్మీప్రసాద్ జన్మదిన వేడుకల్లో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం 4.35 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్ వెళతారు.

గ్రంథాలయాలను విరివిగా స్థాపించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: ప్రతి కళాశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని, సమాజంలో కూడా పౌర

గ్రంథాలయాలను విరివిగా స్థాపించాలని సెయింట్ ఆన్స్ కళాశాల గ్రంథాలయ అధికారి శ్రీమతి జి.శిరీష అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన "గ్రంథాలయ ఉద్యమం" అనే సదస్సుకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ-గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న చరిత్ర అధ్యాపకురాలు జి.లలిత మాట్లాడుతూ పాటూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు మొదలగు ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ లో గ్రంథాలయ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని అన్నారు. వారి సేవలను యువత ఎన్నడూ మరువరాదని అన్నారు. సమావేశంలో అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కళ్ళ జోళ్లు అవసరమైన రోగులకు కళ్ల అద్దాలు తొలివిడత పంపిణీ కార్యక్రమం ఆనందపురం మండలంలో శుక్రవారం నుంచి ప్రారంభమైంది. కుసులవాడ, గండిగుండం సచివాలయం పరిధిలో గత నెలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వైద్య శిబిరంలలో కళ్ల అద్దాలు అవసరమైన వారిని ఎంపిక చేయడం జరిగింది. వారికి శుక్రవారం ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గంగు నాయుడు ఆధ్వర్యంలో ముకుందపురం గ్రామంలో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కన్సెల్ట్ వైద్య శిబిరంలో కళ్ల అద్దాలను స్థానిక సర్పంచ్ కలిమి గంగరాజు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సహనాజ్ సాదియ, సామాజిక వైద్య అధికారి పి.సాంబమూర్తి, పీహెచ్ ఎన్, హెల్త్ సూపర్వైజర్ ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

విశాలాంధ్ర - పాయకరావుపేట: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, డిపాజిట్ సేకరణ నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనకు వివిధ పాఠశాలలకు

చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తేజోమూర్తుల వెంకటేశ్వర్లు, ఎస్.సీతా రామయ్య, ఎన్‌టి సీతారామ మూర్తి, అచ్యుతరావు, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల స్పందనకు 46 వినతులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని డీఆర్వో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల స్పందనకు 46 వినతులు వచ్చాయి. జిల్లా, మండల కార్యాలయాల్లో విధుల నిర్వహించే వివిధ క్యాడర్లకు చెందిన ఉద్యోగులు పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఫిర్యాదులను అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఏవో ఈశ్వరరావు ఉద్యోగుల నుంచి వినతులను స్వీకరించారు. నిర్దిష్ట కాలంలో వీటికి పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీఆర్వో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సౌకర్యార్థం ప్రతి నెలా మూడో శుక్రవారం ఉద్యోగుల స్పందన నిర్వహిస్తున్న విషయం విధితమే.

విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన పాట్లు

విశాలాంధ్ర - కూనవరం: కళాశాల చదువులు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకానికి సంబంధించి కొత్త నిబంధనలను జారీ చేసింది. ఈనెల 24లోగా తల్లిదండ్రులతో విద్యార్థుల జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసి ఆ కొత్త బ్యాంకు అకౌంట్ నెంబర్ సచివాలయంలో అప్లోడ్ చేస్తేనే ఫీజు రీయింబర్స్మెంట్ పడుతుందని డెడ్ లైన్ పెట్టింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడెక్కడో దూర ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఉన్నపాటుగా స్వగ్రామాలకు చేరుకొని తల్లిదండ్రులతో జాయింట్ అకౌంట్ చేయించు కునేందుకు బ్యాంకుల్లో కిక్కిరిసిపోతున్నారు. డిప్లమా చదువుకుంటున్న విద్యార్థులకు అయితే సెమిస్టర్ పరీక్షలు జరుగుతుండగా స్వగ్రామాలకు రావడానికి ఇంకాస్త టైం పట్టే అవకాశం ఉంది. కానీ గడువు ఎక్కువగా లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇదిఇలా

ఉండగా 30 ఏళ్లుగా ముగ్గురితోనే నడుస్తున్న టేకులబోరు ఎస్బిఐ బ్రాంచ్ సిబ్బంది ఇన్ని వందల కొత్త జాయింట్ అకౌంట్లు 24వ తేదీలోగా చేయడం తమ వల్ల కాదని చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వం పరిస్థితి సమీక్షించి జేవిడి జాయింట్ అకౌంట్ల నిబంధనలు సడలించి గడువు పెంచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

మాదిగల విశ్వరూప జాతీయ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చోడవరం: ఉపకులాల విభజన కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గడిచిన 30 సంవత్సరాలుగా చేస్తున్న అలు పెరుగని పోరాటానికి, విశ్వరూప మహాసభ ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలకు మాదిగ ఉపకులాలన్నీ సంతృప్తి చెందినట్లు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గొట్టివాడ సామ్రాట్ కుమార్ తెలియజేశారు. చోడవరం కో ఆపరేటివ్ కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాదిగ రిజర్వేషన్ సమితి పోరాటాలకు ఫలితాలు కలుగుతున్నట్లు వివరించారు. దేశప్రదాని నరేంద్ర మోడీ హామీ మేరకు మాదిగ వాటి ఉప కూలాలు సంతృప్తి చెందారు అని తెలిపారు. మరో ముఖ్య అధితులుగా ఎం.ఎస్.పి. అనకాపల్లి జిల్లా కన్వీనర్ ఎలుసూరి గాటీలు మాదిగ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదిన హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వాటి అనుబంధ కూలాలు జాతీయ కార్యవర్గ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికీ ముఖ్య అధితులుగా భారత ప్రభుత్వం కేంద్రం హెూమ్ శాఖ మంత్రి అమీత్ షా హాజరవుతున్నారని తెలియజేసారు. కావున అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. వాటి అనుబంధ సంఘాలు తప్పనిసరిగా హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్. జిల్లా అధ్యక్షులు నీటిపల్లి ముత్యలరావు, ఎం.ఈ.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్తా శ్రీనివాసరావు, వి. మాడుగుల నియోజకవర్గం నాయుకులు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బిర్సాముండా జయంతి ఉత్సవాలలో కోయ నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర - చింతూరు: జార్ఖండ్లో ప్రతి ఏటా నిర్వహించే బిర్సా ముండా 149వ జయంతి ఉత్సవాల్లో కోయ కళాకారులు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జార్ఖండ్‌కు పంపించడం జరిగింది. ఆదివాసి కళాకారులను ఎప్పుడు ప్రోత్సహించేందుకు ముందు ఉండాలని సంస్కృతి సంప్రదాయాలు భాషలు ఎప్పుడు కలకాలం గుర్తుండిపోతాయని వాటిని కాపాడుకోవడం కోసం ఆదివాసి సమాజం వున్న యువతీ యువకులకు మేధావులు కృషి చేయాలని అన్నారు. జయంతి ఉత్సవాలలో వివిధ రాష్ట్రాలను,

ఇతర దేశాల నుండి సంస్కృతిక కవులు కళాకారులు రచయితలు తదితరులు పాల్గొన్నారు

మాతృభాషను ప్రతి ఒక్కరూ ప్రేమించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: మాతృభాషను ప్రతి ఒక్కరు ప్రేమించాలని, తమ భావాలను మాతృభాషలో వెలుబుచ్చాలని ములగాడ మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (ఎం.ఈ.ఓ.) వెంకటరావు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలుగులో అద్భుత సాహిత్యం ఉందని, చందస్సుతో కూడిన పద్యాలు తెలుగు భాషకే సొంతం అని అన్నారు. ప్రతి ఒక్కరూ అభ్యుదయ కవిత్వాన్ని, కథలను, నాటకాలను చదవాలని అన్నారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామమూర్తి "ఎవరు ఆపగలరు" అనే కవితను, ఈశ్వరరావు "చదువు"అనే కవితను, ప్రముఖ పాత్రికేయులు ఎస్.చలపతిరావు "రండోయ్- రారండోయ్" అనే కవితను, కార్మిక నాయకులు సత్యానందం "నూతన పోకడలు" అనే కవితను, ప్రముఖ రచయిత శ్రీ కె.సత్తి రాజు "మహిళ" అనే కవితను, ప్రముఖ న్యాయవాది జి.కే.వి. రాజు "స్వతంత్ర భారతావని" అనే రచనను చదివి వినిపించారు. అనంతరం ఎం.ఈ.ఓ. వెంకట్రావు మరియు జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి కవులను సత్కరించారు. గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఎంఈఓ వెంకట్రావును, డి.పి.ఓ. భాగ్యలక్ష్మిని అంతా అభినందించారు..కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

వైయస్ జగన్‌ను రెండవసారి సీఎంగా చూడడమే నా చిరకాల కోరిక

పార్టీ ఆదేశిస్తే అరకు ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం: శోభ సోమేశ్వరి

విశాలాంధ్ర - అరకులోయ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను రెండవసారి సీఎంగా చూడడమే నా చిరకాల కోరిక అని రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభ సోమేశ్వరి తెలిపారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక పథకాలపై ఆకర్షితులై ఉన్నత చదువు ఇంజనీరింగ్ ఉద్యోగాన్ని కూడా రాజీనామా చేసి రాజకీయంలోకి రంగ ప్రవేశం చేశానని శోభ సోమేశ్వరి పేర్కొన్నారు. అంతే కాకుండా గిరిజన సహకార సంస్థ డివిజినల్ మేనేజర్‌గా గతంలో తండ్రి శోభ చిన్నంరాజు ప్రోత్సాహంతో రాజకీయంలోకి ప్రవేశించి ప్రజలకు సేవ చేయాలని ఆశ నాలో కలిగిందన్నారు. అలాగే అనంతగిరి మండల జడ్పిటిసి, ఎంపీపీగా పనిచేసిన శోభ వీరభద్ర రాజు పెద్ద నాన్న కావడం పాటు దశాబ్దాల కాలం రాజకీయ అనుభవం గల కుటుంబం కావడంతో రాజకీయంలో స్థిరపడి ప్రజలకు మంచి సేవ చేయాలనే సంకల్పముతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న సమయములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత సహోదరిగా గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్ట్ గా నియమించారని ఎన్నటికీ అన్న జగన్ రుణం తీర్చుకోలేనన్నారు. స్వచ్ఛంద్ర ప్రదేశ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకం అయినప్పటినుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అనేక ప్రభుత్వ అధికారికా కార్యక్రమాలతోపాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటూ కొనసాగుతున్నన్నారు. అలాగే 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తానని సుముకత ను పార్టీ పెద్దలకు ప్రొఫైల్ ను సమర్పించ నున్నను అని ఆమె తెలిపారు.

భక్తి శ్రద్ధలతో నాగులచవితి వేడుకలు

విశాలాంధ్ర - ఎటపాక: నాగులు చవితి పండుగ శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలం లోని గన్నవరం, బుట్టాయి గూడెం,

పుట్టలో పాలు పోసి నాగేంద్రునికి పూజలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహంగా నాగుల చవితి పండుగను జరుపుకున్నారు. సంప్రదాయం ప్రకారం పుట్టలలో పాలు, గుడ్లు, వేసి పూజలు చేశారు. ఏట పాక మండలం బుట్టయి గూడెంలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పుట్టలో పాలు పోసేందుకు చుట్టు పక్కల గ్రామాల నలుమూలల నుంచి భక్తులు, ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



పెందుర్తి: పెందుర్తిలో నాగుల చవితి వేడుకలను ప్రజలు శుక్రవారం భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. ఉదయం నుండే భక్తులు పుట్టలు వద్దకు చేరుకొని పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటల వరకు నాగుల చవితి సందడి గ్రామాలు, పట్టణాల్లో కనిపించింది. పలువురు రాజకీయ నాయకులు ఆయా గ్రామాల్లో చవితి వేడుకలు జరుపుకున్నారు.

హుకుంపేట: నాగుల చవితి పండగ వేడుకలను మండలంలోని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం తెల్లవారు జామునుంచే పుట్టల వద్ద పూజలు చేసేందుకు భక్తులు వారి కుటుంబ సభ్యులతో కలసి గుంపులు గుంపులుగా స్థానికంగా రాళ్ల గెడ్డ, చీడిపుట్ట వంతెనల వద్ద ఉన్న పుట్టల వద్దకు వెళ్లి పాలు, గుడ్లు పోసి మొక్కుబడులు తీర్చుకున్నారు. పలువురు నాగ దోషాలు ఉన్న వారు బంగారు పాము పడగలు చేసుకొని పుట్టల్లో వేసి వారి దోషాలు పోవాలని ప్రార్థించారు. నాగుల చవితి కార్తికమాసం కావటంతో శివాలయలు భక్తులతో కిటకిటలాడాయి.

మారేడుమిల్లి: మారేడుమిల్లి సోమిరెడ్డి పాలెంలో వెలసిన బాల నాగమ్మ తల్లి ఆలయంలో పాములేటి పల్లాల వారి ఆధ్వర్యంలో ఘనంగా పూజల నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని నైవేద్యంగా భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి సాల లలిత కుమారి, సార్ల లింగారెడ్డి, హెచ్‌డబ్ల్యూఓ సార్ల చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మంగిరెడ్డి, సర్పంచ్ సార్ల రమాదేవి, పాములేట్ సుబ్బిరెడ్డి, పాములేటి భాస్కర్ రెడ్డి, పాములేట్టి ప్రతాపరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు షేక్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక వాడల్లో నాగుల చవితి వేడుకలు ఘనంగా



నిర్వహించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుండే స్థానికులు కొండవాలు ప్రాంతాలలో పుట్టల కోసం అన్వేషణ మొదలుపెట్టారు. ఖాళీ ప్రదేశాల్లో కృత్రిమ పుట్టలు నిర్వహించి వాటిలో పాలు పోసుకునే పరిస్థితి నెలకొంది. ఏదైనాప్పటికీ నాగేంద్రుడుకి ఈ పూజలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు.

పెదగంట్యాడ: నాగుల చవితి సందర్భంగా పెదగంట్యాడ శీతనగరం కొండ వద్ద నాగేంద్రునికి ప్రతేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమాలులో పులి వారి కుటుంబం యితర కుటుంబ సభ్యులు నాగేంద్రుని పుట్టలో పాలు పోసి భక్తి శ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీభాయ్ పులి వెంకట రమణ రెడ్డి, పులి పేరు మణు రెడ్డి, పులి రాజా రెడ్డి, శ్రీ రామ రెడ్డి, పెంటయ్య రెడ్డి,అపల రెడ్డి,చుక శ్రీ రాములు, కుమారి అపలనరస,రమణమ, పులి రాము,వెంపాడ అపలరెడి తదితరులు పాల్గొన్నారు.

20 కిలోల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చట్టి పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో భాగంగా 20 కేజీల గంజాయిని పట్టుకుని ఒక వ్యక్తిని పల్సర్ బైక్‌ను మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్గిరి జిల్లా కిందుగుదా గ్రామంలోని కిలో రామచంద్ర వద్ద 20 కేజీల గంజాయి ని గంజాయి ని కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్ర హన్మకొండలోని అభిరామ్‌కు అమ్మేందుకు తీసుకువెళ్తుండగా చట్టి పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో పట్టుకున్నామని చింతూరు ఎస్సై డి శ్రీనివాస్ తెలిపారు. పల్సర్ బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తుల్లో హరి అనే వ్యక్తి పారిపోగా మత్త సంజయ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. మొత్తం నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నానని అన్నారు.

తాడుపెద్దు దాడిలో ఒక వ్యక్తి మృతి

విశాలాంధ్ర- కోటవురట్ల: తాడు పెద్దు దాడి చేసిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కోటవురట్ల గ్రామానికి చెందిన జవ్వాది ప్రకాష్ (50) తాపీ మేస్త్రి గా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై నర్సీపట్నం వెళ్లి తిరుగు ప్రయాణంలో ఎండపల్లి వద్ద తాడుపెద్దు ఎదురుగా వచ్చి ప్రకాష్ ని బలంగా ఢీ కొట్టింది. తడుపెద్దు కొమ్మలతో ప్రకాష్ ని పొడవడంతో ప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడకు చేరుకొని జరిగిన సంఘటన పై కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్సై నారాయణరావు తెలిపారు.

మధుమేహ వ్యాధిగ్రస్తులకి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్

విశాలాంధ్ర -విశాఖ సిటీ: భారతదేశపు మొట్టమొదటి బయోసిమిలర్ ఇన్సులిన్ అస్పార్ట్, ని విడుదల చేసినట్లు యుఎస్ వి ప్రైవేట్ లిమిటెడ్ మరియు బయోజెనోమిక్స్ ప్రకటించాయి. మధుమేహం ఉన్నవారి చికిత్స అవకాశాలను ఇది మెరుగుపరుస్తుంది. భారతదేశంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యగా మధుమేహం నిలుస్తుంది. దేశపు జనాభా లో 11.4 శాతం అంటే 101 మిలియన్ ల మంది ఈ సమస్య తో బాధపడుతున్నారు. ఇది కాకుండా, అదనంగా 136 మిలియన్ల మంది ప్రీ-డయాబెటిక్ సమస్యతో ఉండటం తో పాటుగా తక్కువ సమయంలో డయాబెటిస్‌గా మారే అవకాశం కలిగి ఉన్నారు. ఇన్సూక్విక్ అనేది "మేక్ ఇన్ ఇండియా" ఉత్పత్తి. 100 శాతం స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి మరియు తయారు చేయబడింది. ప్రపంచ నాణ్యతా ప్రమాణాల కోసం అత్యంత క్లిష్టమైన క్లినికల్ పరీక్షలను ఎదుర్కొంది.

లక్కవరం ఎడ్లబండ్లు పందెంలో విజేతగా అర్జునగిరి

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని లక్కవరం గ్రామంలో నాగుల చవితి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఎడ్ల బళ్ళు పందెంలో మొదటి స్థానంలో చీడికాడ మండలం అర్జునగిరికి చెందిన పరవాడ నాయుడు ఎడ్లు బండి 3 నిముషాల 28 సెకండ్ల 50 పాయింట్లతో మొదటి స్థానం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. రెండవ స్థానం లో నరసయ్య పేటకు చెందిన శివ తేజ, మూడవ స్థానంలో వల్లం పూడికి చెందిన ఏడువాక సత్తిబాబు గెలుచుకోగా, మిగిలిన 8 స్థానాల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. ప్రతి ఏటా నిర్వహించే విధంగా ఎడ్ల బండ్ల పరుగు ప్రదర్శన యధావిధిగా నిర్వహించడం జరిగిందని గ్రామస్థులు తెలియజేశారు. ఈ పరుగు ప్రదర్శనకు 25 ఎడ్ల బళ్ళు పాల్గొన్నాయి. విజేతలకు ప్రథమ స్థానంకు రూ. 12,000 లు, రెండవ స్థానంకు రూ. 10,000 లు, మూడవ స్థానంకు రూ. 8,000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీరంరెడ్డి వెంకట రమణ (శ్రీను), ఉప సర్పంచ్ సింహాచలం నాయుడు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవోలో నిబంధనలు మార్చాలి

విశాలాంధ్ర - పెందుర్తి: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవోలో నిబంధనలు మార్చాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల వచ్చేలా జీవోలో సవరణలు చేయాలనీ ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, జీవో నెంబర్ 395 లో నిబంధనలు పెట్టి జర్నలిస్టులను నిరాశకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర విభజన అనంతరం తొలిసారిగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నందున 2014 తర్వాత లబ్ది పొందని, అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఇళ్ల స్థలాలకు జర్నలిస్ట్ తరుపున 40 శాతం వాటా చెల్లించాలన్న నిబంధన వారికీ భారంగా ఉంటుందన్నారు. జర్నలిస్టులకు గాని, జర్నలిస్ట్ భార్యకు గాని ఇళ్ళు లేదా ఇంటి స్థలం ఉంటే ఇళ్ల స్థలానికి అర్హులు కాదన్న నిభంధన వలన రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది జర్నలిస్టులకు న్యాయం జరిగే అవకాశం లేదని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 60:40 ప్రాతిపదికగా రూపొందించిన నిబంధనలను అందరికి అనువుగా 90:10 నిష్పత్తిలో చెల్లించేలా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని సూచించారు. అంతేకాకుండా ఇళ్ల స్థలాలు కూడా నివాస యోగ్యమైన ప్రదేశాల్లో కేటాయించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో 1/70 నిబంధన అమలులో ఉన్నందున అక్కడ ఉన్న జర్నలిస్టులకు దగ్గరలో ఉన్న మైదాన ప్రాంతాలలో ఇళ్ళు కేటాయించాలని కోరారు. నిభంధనలు సడలించి అర్హులైన జర్నలిస్టుల ందరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డికి ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు విజ్ఞప్తి చేసారు

కొత్తకోట సర్కిల్ పోలీసు స్టేషన్‌ను సందర్శించిన డిఐజి హరికృష్ణ

విశాలాంధ్ర- రావికమతం: కొత్తకోట సర్కిల్ కార్యాలయాన్ని డిఐజి ఎస్. హరికృష్ణ శుక్రవారం సందర్శించారు. ఆయన వెంట అనకాపల్లి ఎస్పీ మురలీకృష్ణ కూడా ఉన్నారు. ముందుగా సర్కిల్, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి అధికార్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విలేకర్లుతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసు శాఖ చేపట్టిన ప్రత్యేక చర్యలు తనిఖీలు కారణంగా రోడ్డు ప్రమాదాలు. గంజాయి రవాణా, మన నీయంగా తగ్గినట్లు చెప్పారు. గతేడాది తన పరిధిలో 46శాతం రోడ్డు ప్రమాద మరణాలు చోటు చేసుకోగా ఈ ఏడాదికి 23 శాతానికి తగ్గిందామన్నారు, అలాగే గంజాయి వ్యాపారులపై పటిష్ట్ నిఘా ఏర్పాటు చేయడం గంజాయి తోటల నిర్మూలన చేయడం వలన రవాణా ఘననీయంగా తగ్గిందన్నారు. ఈ ప్రాంతం ఏజెన్సీకి ఆనుకుని ఉండటం రవాణాపై నిఘా పెంచామన్నారు. నాటు సారా తయారీ దారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి వారికి ఉపాధి కల్పిస్తూ సారా తయారీనుంచి దూరం చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రధాన రహదారి అయిన బిఎన్ రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, హుజ్రాలు మితిమీరి దబ్బులివ్వని వారిపై దాడులు చేస్తున్నారని తన దృష్టికి వచ్చినట్టు చెప్పారు. వాటిపై తగిన చర్యలకు ఆదేశాలిస్తామన్నారు. ఈ. కార్యక్రమంలో అనకాపల్లి డిఎస్ సుబ్బరాజు కొత్తకోట సీఐ ఇలియాస్ మహమ్మద్ ఎస్ఐ లక్షణరావు ఉన్నారు.

ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తులు

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం సీలేరు పంచాయతీ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని డేటా ఎంట్రీ ఆపరేటర్ సుభాన్‌బీబీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం స్థానిక జిసిసి డిపో వద్ద దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకునే వినియోగదారులు దరఖాస్తుతో పాటు కులధృవీకరణ పత్రం, లతెల్లరేషన్ కార్డు జెరాక్స్‌లను జత చేసి ఇవ్వాలన్నారు. సీలేరులో ఇప్పటి వరకు 85 దరఖాస్తులు వచ్చాయని, ఇంకా అర్హులైన వినియోగదారులు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పేదలకు రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని కిముదుపుట్టు గ్రామంలో ఎస్తేరు రాణి ఫౌండేషన్ ట్రస్ట్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో శుక్రవారం 440 మంది నిరుపేద గిరిజనులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాప కురాలు ఎస్తేరురాణి మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామల్లో అనేక మంది నిరుపేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ జీవనం కొన సాగిస్తున్నారన్న విషయాన్ని గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వంజా సువార్తమ్మ, షేక్ గౌషియ, బసవకుమారి, సుబ్బారెడ్డి, గోవింద్రారాజు, బాజికేసన్న, క్రైస్తవ దైవసే వకులు నూకన్న అబ్రహం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - గొలుగొండ: రాష్ట్రవ్యాప్తంగా దొంగతనాలకు పాల్పడుతున్న చెడ్డి గ్యాంగ్ సమాచారంపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి అనుమానాలు ఉన్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కృష్ణ దేవి పేట ఎస్ఐ ఎం.ఉపేంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రచురించిన వాల్ పోస్టర్లను కేడిపేట పోలీసులు వివిధ గ్రామాల్లో జనాలు రద్దీగా ఉండే చోట్ల అంటించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. చెడ్డి గ్యాంగ్ దొంగతనాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - హుకుంపేట: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో నాలుగవ రోజు గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో బీవీకే, ఆశ్రమ బాలుర పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు సుమారు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని వి.మానస మాట్లాడుతూ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వ్యాసరచన, క్విజ్ వివిధ ఆటల పోటీల్లో ముగింపు రోజు గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏ రామకృష్ణ, జీ రమేష్ నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా రేఖపల్లి గ్రామంలో వెళ్లి ఇంటింటికి తిరిగి మొబైల్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, కార్యదర్శి బురక కన్నారావు, ఉపాధ్యక్షులు ముత్యాల రాంబాబు, ఉపాధ్యక్షురాలు ప్రమీల, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, ఐటీడీపీ కన్వీనర్ ముత్యాల సిద్దు, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్‌రావు, సీనియర్ నాయకుడు గుండు బోయిన వెంకటస్వామి, మండల కార్యదర్శి లు అంజన్ రావు, సున్నం నాగేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జులు బీరక సూర్య ప్రకాష్ రావు, కారం సిరమయ్య, ముత్యాల చంద్రశేఖర్, బూత్ కన్వీనర్లు పాయం సుబ్బారావు, రేవు సింహాచలం, ముత్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రెసిడెన్షియల్ స్కూల్ తమ వార్షికోత్సవ వేడుకలు - స్పెక్ట్రమ్ 2023 ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ సదస్సుకు ఎన్ ఎస్ టి ఎల్ సైంటిస్ట్ డాక్టర్ హెచ్.ఎస్.దాస్, అర్జున పురస్కార గ్రహీత, లాన్ టెన్నిస్ క్రీడాకారులు సాకేత్ మైనేని, విశాఖ వ్యాలీ స్కూల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో యాజమాన్యం చూపుతున్న అద్భుతమైన చొరవను దేశ నిర్మాణంలో వారు పోషిస్తున్న కీల పాత్రను అభినందించారు. స్పెక్ట్రం ను స్కూలు విద్యార్థులు, సిబ్బంది. సమిష్టిగా అద్భుతంగా రూపొందించి పిల్లల తల్లితండ్రులను మరియు అతిధులను వార్షిక కార్యక్రమాలతో అలరించారు. ప్రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు స్పెక్ట్రం లోని ప్రతి రంగును అందంగా చూపించే ప్రయత్నం చేసారు.

స్పెక్ట్రం ప్రదర్శన ఆద్యంతం ప్రతిభను ప్రదర్శిస్తూ కొనసాగినది. ప్రెసిడెన్షియల్ స్కూల్ 3000 మందికి పైబడిన విద్యార్థుల అవసరాలను తీర్చటం మరియు వారిని క్రమశిక్షణతో 21వ శతాబ్దపు సాంకేతిక నైపుణ్యతతో సమర్థవంతులుగా తీర్చిదిద్దుటలో నిమగ్నమై ఉందని పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా చెప్పారు.

రాష్ట్రంలో రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమే

విశాలాంధ్ర - కొమ్మది: రాష్ట్రంలో రాబోయేది ఉమ్మడి ప్రభుత్వమేనని, సమ సమాజం అన్న మాటకు కనీసం అర్థం తెలిని వ్యక్తి జగన్ అని, ఇప్పుడు సామాజిక న్యాయం,సాధికారికత అంటూ బస్సు యాత్రలు చేయడం సిగ్గు చేటు అని విశాఖ జిల్లా జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎండాడ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆనియోజకవర్గ ఇన్చార్జ్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు పరిచయ వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ అబద్ధాల కోరు సీఎం జగన్‌కు రాజకీయ సమాధి కట్టాలని, అధికారంలో ఉన్న ఒక దుర్మార్గపు పార్టీని ఇంటికి పంపాలని సంకల్పం సిద్ధం చేస్తున్నాం అని, వైసీపీ వారు వేలసంఖ్యలో దొంగ ఓట్లను తయారు చేస్తున్నారని, ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టి ప్రజలలో తిరగనివ్వకుండ చేస్తున్నారని, ముఖ్యమంత్రి స్థాయిలో లక్షల స్థాయిలో సంపాదిస్తే ఎమ్మెల్యే స్థాయిలో వేల స్థాయిలో దోచుకుంటున్నారన్నారు. ఇప్పటివరకు భీమిలి నియోజకవర్గంలో జనసేన పార్టీని అనేక కార్యక్రమాలను వివరించారు. నియోజవర్గం పరిధిలోని ఆ క్రమంలో భూకబ్జాలు పై జనసేన పార్టీ చేపట్టిన కార్యక్రమాలపై భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ సందీప్ ను అభినందించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ ఇక్కడ విజయం సాధించిందని,అలాగే 2024జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థిని ఉమ్మడి పార్టీ కార్యకర్తలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం సమన్వయ కర్త బీవి కృష్ణయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ఇ.ఎన్.ఎస్. చంద్రరావు, మీడియో ఇంచార్జ్ నాగోతి నరసింహానాయుడు, నక్కాశ్రీధర్, శాఖరి శ్రీనుబాబు, పోతిన అనురాధ, పరిమి భువనేశ్వరి, పోతిన తిరుమలరావు, తమ్మిన అప్పలరాజు, ఒమ్మి దేవి యాదవ్, పిళ్ళా శ్రీను, ఇద్దిపిల్లి నానాజి, వాంద్రశి అరవింద్, తాడివాడ ప్రశాంత్, సంతోష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో మెరుగైన వైద్యసేవలు అందించాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: ఏజెన్సీలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎం.పి.పి. కారం లక్ష్మీ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సి.పి.ఎం. పార్టీ బృందంతో పాటు వెళ్లి రేఖపల్లి పి. హెచ్.సి.ని పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులను వైద్య సేవలు ఏలా ఉన్నాయి అంటూ అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. స్పెషలిస్టు డాక్టర్లను ఏర్పాటు చేసి గిరిజన గిరిజనేతర పేదలకు దురప్రాంతాలకు వెళ్లకుండా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం.పార్టీ జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, కార్యదర్శి సోయం చిన్నబాబు నాయకులు పంకు సత్తిబాబు, లక్ష్మణరావుతదితరులు పాల్గొన్నారు.